
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 60 | 03-11-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



# కాశీబుగ్గలో... 'తొక్కిసలాట'..!!

## 9 మంది మృతి..
### పలువురికి తీవ్రగాయాలయ్యాయి

- కాశీబుగ్గలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది..
- ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి
- ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు
- ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది..
- పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు...
- ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి
- క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలిస్తున్నారు
- మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు
- సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం..
- వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది

**శ్రీకాకుళం:** కాశీబుగ్గలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 9 మంది భక్తులు మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను టెక్కలి మండలం రామేశ్వరానికి చెందిన చిన్నమ్మి (50), పట్టిలసారి గ్రామానికి చెందిన రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన నీలమ్మ (60), మందసకు చెందిన రాజేశ్వరి (60), బృందావతి (62) నందిగాం మండలానికి చెందిన యశోదమ్మ (56), సోంపేటకు చెందిన నిఖిల్ (13), పలాసకు చెందిన అమ్ముడమ్మగా గుర్తించారు. రూప అనే మరో మహిళ కూడా ప్రాణాలు కోల్పోయింది. ఆమె వివరాలు తెలియాల్సి ఉంది.



**చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి..** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. "ఈ దురదృష్టకర ..2వ పేజీలో

## ఇస్రో మరో సంచలనం..!!
### రాకెట్ ప్రయోగానికి కౌంట్ డౌన్
# షురూ!

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అంతరిక్ష ప్రయోగాల పరంపరలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంత్రం ఐదు గంటల ఇరవై ఆరు నిమిషాలకు షార్ లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుండి శాస్త్రవేత్తలు Lvm 03M 5 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించేందుకు ఇస్రో సిద్ధమైంది.

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రతిష్టాత్మక బాహుబలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఆదివారం (నవంబర్




02) సాయంత్రం 5:26 నిమిషాలకు తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుండి ఎల్వీఎం-3 ఎం5 (LVM3 -M5)అనే బాహుబలి రాకెట్ ప్రయోగం ద్వారా సీఎంఎస్-03 (CMS-3)అనే ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగిలోకి పంపేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించిన ..2వ పేజీలో

---

### కాశీబుగ్గలో తొక్కిసలాట..
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని తెలుస్తోంది. ఈ విషయంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఘోర తొక్కిసలాటలో 9 మంది భక్తులు మరణించడం అందరినీ కలిచివేసింది. ఈ దుర్ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తాం...: ప్రధాని మోదీ**

- వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం
- తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా..
- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా..
- తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది
- మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా..: : అమిత్ షా
- ఏకాదశి సందర్భంగా శనివారం వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు
- ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది..పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు
- ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా స్పందించారు "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా" అని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. "తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి ..2వ పేజీలో

### ఆలయంలో తొక్కిసలాట ఘటన
# కలచివేసింది..!!

- తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం
- భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరం
- ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలి
- అధికారులు, ప్రజాప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు
- భక్తులు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది: లోకేశ్
- మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని ఆదేశాలు

**కాశీబుగ్గ:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందని అన్నారు. భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సీఎం కోరారు. ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు పోటెత్తడంతో కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఇప్పటి వరకు తొమ్మిది



మృతి చెందినట్లు సమాచారం. ..2లో..

---

### ఆలయాల వద్ద భక్తుల రద్దీని..
# క్రమబద్ధీకరించాలి

- తొక్కిసలాట ఘటనపై పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం
- 9 మంది భక్తులు మృతి చెందడం దురదృష్టకరం
- వారిలో చిన్నారి కూడా ఉండటం తీవ్రంగా కలచివేసింది
- ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా
- ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది
- మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది
- ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఆలయంలో
- జరిగిన ఈ ఘటనపై విచారణ చేపడతాం...
- ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలి
- క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి
- రద్దీ ఉండే ఆలయాల్లో పోలీసు బందోబస్తు...
- మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలి...: పవన్ కల్యాణ్


శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 9 మంది భక్తులు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. వారిలో చిన్నారి కూడా ఉండటం తీవ్రంగా



కలచివేసిందని చెప్పారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది. ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఆలయంలో జరిగిన ఈ ఘటనపై

# విద్యార్థులకు గుడ్‌న్యూస్..!!
### నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులు

అధికారిక సెలవులతో పాటు నవంబర్ లో అనధికారిక సెలవులు కూడా విద్యాసంస్థలకు వచ్చే అవకాశాలున్నాయి.



ముఖ్యంగా డిగ్రీ, ఇంజనీ రింగ్ వంటి వృత్తి విద్యా కళాశాలలు ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిల కోసం ఉద్యమానికి సిద్ధమయ్యాయి. నవంబర్ 1 లోపు..

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. వారికి రూ.5 లక్షలు

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నిన్న వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం.. బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇక వారికి 5 లక్షల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు..**

మొంథా తుపాను తెలుగు రాష్ట్రాలకు అతలకుతలం చేసింది. తుఫాను కారణంగా పంట నష్టంతో పాటు చాలా ఇళ్లు తీవ్రంగా నష్టపోయాయి. ఈ నేపథ్యంలో నిన్న సీఎం రేవంత్‌రెడ్డి వరద ప్రరభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే నిర్వహించారు. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని, అలాగే మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. అలాగే నీట మునిగిన ఇంటికి రూ.15 వేలు, ఇల్లు పూర్తిగా కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అంశంపై పరిశీలిస్తామని తెలిపారు. అలాంటి వారికి ఇల్లు మంజూరు కోసం పరిశీలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. బాధితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని వెల్లడించారు. ముంపు ప్రాంతాల్లో కాలినడకన తిరిగి.. బాధితులను పరామర్శించారు.



ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అలాగే హనుమకొండ కలెక్టరేట్‌లో ఏడు జిల్లాల అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వర్షాలు, వరద నష్టాలపై తక్షణమే నివేదికలు తయారు చేయాలని సూచించారు. వరద కారణంగా గొర్రె చనిపోతే రూ.5 వేలు, గేదె, ఆవు చనిపోయినట్లయితే రూ.50 వేల పరిహారం ఇచ్చేలా ప్రతిపాదించాలన్నారు. అలాగే వర్షాల కారణంగా కూలిపోయిన ఇల్లు, షెడ్లను సీఎం పరిశీలించి బాధితులతో మాట్లాడారు. వర్షాల కారణంగా పిల్లల పుస్తకాలు, సర్టిఫికెట్లు, నిత్యావసరాలు, ఇతర సామగ్రి మొత్తం వరదలోనే కొట్టుకుపోయాయని బాధితులు సీఎంకు వివరించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో తుపాను ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించాను. ఈ పర్యటనలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాశీబుగ్గలో.. 'తొక్కిసలాట'..!!

**(మొదటిపేజి తరువాయి)** ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర




చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

**12 ఎకరాల్లో ఆలయం..** నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

## కాశీబుగ్గలో తొక్కిసలాట..
## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**(మొదటిపేజి తరువాయి)** తెలియజేస్తున్నా" అని విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి సందర్భంగా శనివారం వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారని తెలుస్తోంది. సుమారు 20 మంది గాయపడినట్లు సమాచారం.

## ఆలయంలో తొక్కిసలాట ఘటన
## కలచివేసింది

(మొదటిపేజి తరువాయి)

**భక్తులు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది: లోకేశ్**

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి



చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోందన్నారు. సమాచారం అందిన వెంటనే అధికారులు, జిల్లాకు చెందిన మంత్రి అచ్చెన్నాయుడుతో, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో మాట్లాడినట్లు చెప్పారు. బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని ఆదేశించినట్లు వివరించారు

## ఆలయాల వద్ద భక్తుల రద్దీని క్రమబద్ధీకరించాలి

**(మొదటిపేజి తరువాయి)** విచారణ చేపడతాం. ఆధ్యాత్మికంగా విశిష్టమైన రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల వద్ద యంత్రాంగం భక్తుల రద్దీని క్రమబద్ధీకరించాలి. ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలి. క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి. రద్దీ ఉండే ఆలయాల్లో పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలి" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## కాశీబుగ్గ తొక్కిసలాట..

**విచారణకు ఆదేశించిన హోంమంత్రి**

కాశీబుగ్గ: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో



మాట్లాడారు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు పోటెత్తడంతో కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం

# ఇస్రో మరో సంచలనం..!!

## రాకెట్ ప్రయోగానికి కౌంట్ డౌన్ షురూ!

**(మొదటిపేజి తరువాయి)** కౌంట్ డౌన్ ప్రక్రియ మొదలైంది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అంతరిక్ష ప్రయోగాల పరంపరలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంత్రం ఐదు గంటల ఇరవై ఆరు నిమిషాలకు షార్ లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుండి శాస్త్రవేత్తలు Lvm 03 M 5 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించేందుకు ఇస్రో సిద్ధమైంది. అందులో భాగంగానే రేపు సాయంత్రం తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలోని రెండవ లాంచ్ పాడ్ ఈ రాకెట్ ప్రయోగానికి వేదిక కాబోతుంది. ఈ రాకెట్ ప్రయోగం ద్వారా 4400 కేజీలు బరువు కలిగిన cms 03 (GSAT..7R )అనే ఉపగ్రహాన్ని భూమి నుంచి 36000 వేల కిలోమీటర్ల ఎత్తున ఉన్న GTO ORBIT(GEO SYNCHRONOUS TRANSFER ORBIT) భూ బదిలీ కక్ష లోకి ఈ భారీ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టనున్నారు. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (SHAR) నుండి LVM-3 M-5 రాకెట్ ప్రయోగాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే శాస్త్రవేత్తలు రాకెట్ అనుసంధాన పనులను పూర్తి చేసుకుని ఈ వాహక నౌకను శ్రీహరికోటలోని రెండవ లాంచ్ ప్యాడ్ కు సురక్షితంగా తరలించి ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి చేసి కౌంట్ డౌన్ ప్రక్రియను కూడా ప్రారంభించారు. ఈ కౌంట్ డౌన్ ప్రక్రియ 24గంటల సమయం పాటు నిర్విరామంగా కొనసాగిన తర్వాత సరిగ్గా నవంబర్ 2 సాయంత్రం ఐదు గంటల ఇరువై ఆరు నిమిషాలకు నిప్పులు చిమ్ముతూ నింగికి ఎగురుతుంది. Lvm-03 M5 అయితే ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి శ్రీహరికోటలోని రెండవ లాంచ్ ప్యాడ్ వద్ద రాకెట్ ప్రయోగ రిహార్సల్స్ కూడా పూర్తి చేశారు. అయితే వాతావరణం కనుక అనుకూలిస్తే శాస్త్రవేత్తలుఅనుకున్న ప్రకారం ఈ భారీ బహుబలి రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా ప్రయోగించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఏది ఏమైనా ఈ తరహా రాకెట్ ప్రయోగాలు ఇస్రో శాస్త్రవేత్తలు షార్ నుండి ఇప్పటి వరకు ఇంత బరువు కలిగిన ఉపగ్రహాన్ని పంపడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం అయితే ఇస్రో మరో మైలు రాయిని చేరుకుంటుంది. ఈ ప్రయోగం ద్వారా అంతరిక్షంలోకి పంపుతున్న cms 03 కమ్యూనికేషన్ ఉపగ్రహం కక్షలో పది సంవత్సరాల పాటు పరిభ్రమిస్తూ సేవలు అందిస్తుంది. ఇదిలావుంటే, ఇంటర్నెట్ సౌకర్యాల కోసం ఇస్రో జీసాట్ సెవెన్ (Gsat..7) అనబడే ఉపగ్రహాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు 2013 వ సంవత్సరంలో ఫ్రెంచ్ గయానా నుండి కమర్షియల్ రాకెట్ ప్రయోగంగా ప్రయోగించింది. ఆ రోజు నుండి భారత దేశంకు gsaat-7 శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందిస్తూ ఉన్న ఈ ఉపగ్రహం కాలపరిమితి ముగియడంతో ఇస్రో శాస్త్రవేత్తలు సరికొత్త టెక్నాలజీతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన జీసాట్ సెవెన్ ఆర్ GSAT..7R (cms 03 )అనే ఈ ఉపగ్రహాన్ని అధునాతన టెక్నాలజీలతో రూపకల్పన చేసిన ఈ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగికి పంపేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అయితే 4400 కేజీలు బరువు కలిగిన cms 03 ఉపగ్రహం ద్వారా భారత దేశంలోని భూ బాగంతో సహా మారుమూల ప్రాంతాలైన అటవీ ప్రాంతం, విస్తృత సముద్ర ప్రాంతంలో మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఈ GSAT..7R (cms 03)ఉపగ్రహం ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. కమ్యూనికేషన్ రంగం కోసం 2013 లో ఇస్రో ఫ్రెంచ్ గయానా నుండి ప్రయోగించిన ఈ Gsat ..7 ఉపగ్రహం కాల పరిమితి ముగియడంతో తిరిగి కొత్త ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన జిసాట్ సెవెన్ ఆర్ అనే ఉపగ్రహాము ద్వారా భారతదేశానికి సరికొత్త విధానంలో ఇంటర్నెట్ సౌకర్యాలను మారుమూల ప్రాంతాల సైతం అందుకునే విధంగా ఈ జి సాట్ సెవెన్ ఆర్ అనే ఉపగ్రహానికి శాస్త్రవేత్తలు ప్రాణం పోశారు. ఈ Gaast-7R శాటిలైట్ భూమి మీద నుండి 36 వేల కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష జీటిఓ ఆర్బిట్ లోకి ఈ శాటిలైట్ ను శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టనున్నారు. ఈ GAST-7R ప్రయోగించిన రోజు నుండి మరో పది సంవత్సరాల కాలం పాటు భారతదేశానికి మెరుగైన ఇంటర్నెట్ సేవలను అందించే విధంగా ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. అయితే భారతదేశంలోని పలు మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పూర్తిగా సరిపడినంత ఇంటర్నెట్ సౌకర్యాలు లేక నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇస్రో సరికొత్త టెక్నాలజీతో ఈ జిసాట్ సెవెన్ ఆర్ ఉపగ్రహానికి రూపకల్పన చేసి ఈ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగిలోకి పంపేందుకు ఏర్పాట్లు చేసింది. దీంతో మరెన్నో మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించేందుకు శాస్త్రవేత్తలు ఈ ప్రయోగం చేపడుతున్నారు.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్..!!

**నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులు**

**అధికారిక సెలవులతో పాటు నవంబర్ లో అనధికారిక సెలవులు కూడా విద్యాసంస్థలకు వచ్చే అవకాశాలున్నాయి. ముఖ్యంగా డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్యా కళాశాలలు ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిల కోసం ఉద్యమానికి సిద్ధమయ్యాయి. నవంబర్ 1 లోపు..**

ఇప్పుడు పండగ సీజన్ ముగిసింది. దసరా, దీపావళి సెలవులు ముగిశాయి. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు అధికారులు. భారీ వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అక్టోబర్‌లో భారీగా



సెలవులు వచ్చాయి. ఇప్పుడు నవంబర్ నెల మొదలైంది. ఈనెలలో మొదటి వారంలో కూడా సెలవులు రానున్నాయి. సహజంగానే సెలవులంటే ఇష్టపడే విద్యార్థులు ఈనెలలో కూడా ఎన్నిరోజులు సెలవులు వస్తాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్యోగులు కూడా నవంబర్ సెలవుల సమాచారం కోసం హాలిడేస్ జాబితాను పరిశీలిస్తున్నారు. ఆసక్తికర విషయం ఏంటంటే అక్టోబర్ మాదిరిగానే నవంబర్ లో కూడా ఫస్ట్ వీక్ లో వరుస సెలవులు వస్తున్నాయి. ఈ నెల మొదటి వారంలోనే మొత్తం నాలుగు రోజులు విద్యాసంస్థలు, ఆఫీసులు మూతపడనున్నాయి. నవంబర్ 2 ఆదివారం సాధారణంగా ఈ రోజు అందరికీ సెలవే ఉంటుంది. ఆదివారం సెలవు ముగిసి ఓ రెండ్రోజులు స్కూళ్లు యధావిధిగా కొనసాగుతాయో లేదో నవంబర్ 5 (బుధవారం) మరో సెలవు వస్తోంది. ప్రస్తుతం కార్తీకమాసం కొనసాగుతోంది. ఈ సందర్భంగా దేవాలయాలు శివనామ స్మరణతో మారుమోగుతున్నాయి. ఈ నెలను హిందువులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. అందులోనూ ఈ నెలలో వచ్చే పౌర్ణమి మరింత ప్రత్యేకమైనది. అందుకే ఈరోజు విద్యాసంస్థలకు సెలవు ఉంటుంది. అలాగే 5న గురునానక్ జయంతి కూడా ఉంది. దీంతో సెలవు ఉండే అవకాశం ఉంటుంది. కార్తీక పౌర్ణమి సెలవు ముగియగానే నవంబర్ 6,7 (గురు, శుక్ర) పాఠశాలలకు రెండో శనివారం. ) స్కూళ్ళు కొనసాగుతాయి. ఇక నవంబర్ 8 రెండో శనివారం, మరుసటి రోజు ఆదివారం. ఇలా రెండు రోజుల పాటు విద్యార్థులకు సెలవులు రానున్నాయి. మొత్తం మీద చూసుకుంటే నవంబర్ 2, 5, 8, 9 తేదీల్లో సెలవులే.

**విద్యాసంస్థల యాజమాన్యల సమ్మె..** అధికారిక సెలవులతో పాటు నవంబర్ లో అనధికారిక సెలవులు కూడా విద్యాసంస్థలకు వచ్చే అవకాశాలున్నాయి. ముఖ్యంగా డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్యా కళాశాలలు ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిల కోసం ఉద్యమానికి సిద్ధమయ్యాయి. నవంబర్ 1 లోపు తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, లేదంటే నవంబర్ 3 నుండి నిరవధికంగా విద్యాసంస్థల బంద్ చేపడతామని "ది ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్" ప్రభుత్వాన్ని హెచ్చరిస్తోంది. సమ్మె కనుక చేపట్టినట్లయితే విద్యాసంస్థలకు నవంబర్‌లో వరుస సెలవులు వచ్చే అవకాశాలున్నాయి.

## మరో అల్పపీడనం మూడు రోజులు
## భారీ వర్షాలు

మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణశాఖ తెలంగాణకు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ కేంద్ర హెచ్చరికల ప్రకారం.. గురువారం తూర్పు విదర్భ దాని సమీపంలోని దక్షిణ ఛత్తీస్గఢ్ ప్రాంతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం గడిచిన ఆరు గంటల్లో ఉత్తర, వాయువ్య దిశలో కదిలి వాయువ్య ఝార?ండ్ దాని సమీపంలో కొనసాగుతోంది. ఈ తీవ్ర అల్పపీడనం రానున్న 12 గంటల్లో ఉత్తర వాయువ్య దిశలో కదులుతూ బీహార్ మీదుగా బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ సహా పలు తీర ప్రాంత జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతారణ కేంద్ర హెచ్చరికలు జారీ చేసింది. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలు తడిసి ముద్దయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రజల జీవనం మొత్తం అస్తవ్యస్తమైపోయింది. ఈ తుఫాన్ నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటుండగా మరోసారి వర్షాల హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## శ్రీ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని సందర్శించిన ప్రధాని మోదీ

**ఛత్తీస్‌గఢ్:** రాయ్‌పుర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆస్పత్రికి చేరుకున్న మోదీకి.. 'వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్' వ్యవస్థాపకులు మధుసూదన్ సాయి స్వాగతం పలికారు. సత్యసాయి సంజీవని ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి చిత్రపటాన్ని అందజేశారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం.. ఆ ఆస్పత్రిలో చికిత్స పొందిన




చిన్నారులకు ప్రధాని ధ్రువపత్రాలు అందజేశారు. చిన్నారుల ప్రశ్నలకు ఓపిగ్గా సమాధామిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్యసాయి సంజీవని ఆస్పత్రి ట్రస్టీల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు. వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్‌లో భాగంగానే 'శ్రీ సత్యసాయి సంజీవని' ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. ఈ మిషన్ వైద్యం, విద్య, పోషకాహార రంగాల్లో వందకు పైగా దేశాల్లో సేవలందిస్తోంది. భారత్‌లోని 25 రాష్ట్రాల్లో 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రోజూ కోటి మంది ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తోంది. అంతేకాకుండా దేశంలోనే మొట్ట మొదటి ఉచిత ప్రైవేటు వైద్య కళాశాలను కూడా నిర్వహిస్తోంది. ఈ మెడికల్ కాలేజీని ప్రధాని నరేంద్ర మోదీ 2023లో ప్రారంభించారు. ఉచిత వైద్య కళాశాలతో పాటు శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ పేరిట ఓ విశ్వవిద్యాలయం కూడా ఉంది. అంతేకాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 6వ తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. దేశంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకారాన్ని అందిస్తున్నారు.

# కార్తీక మాసంలో స్నాన ఘట్టాల వద్ద వద్ద భద్రతా చర్యలు పటిష్టం

**- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

అనకాపల్లి,ప్రజలకి చేరువ ప్రతినిధి

కార్తీక మాసం సందర్భంగా భక్తులు జిల్లా పరిధిలోని సముద్రతీరప్రాంతాలు, నదులు, శివాలయాలకు అధిక సంఖ్యలో తరలి వస్తారని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు సమగ్ర భద్రతా చర్యలు చేపట్టబడ్డాయి. సముద్రతీర ప్రాంతాలు ప్రధాన నదీ తీరాల్లో పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తుల రక్షణ కోసం గజ ఈతగాళ్ళు నియాముంచారు.మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించారు. వినోదప్రదేశాలు, వనభోజన ప్రదేశాలు, పిక్నిక్ స్పాట్లలో పెట్రోలింగ్ ను పెంచారు. శివాలయాల వద్ద ఎటువంటి దొంగతనాలు, పిక్‌పాకెటింగ్, ఈవ్ టీజింగ్ జరగకుండా నిఘా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "జిల్లా పోలీసు శాఖ భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా కార్తీక మాసం ఆచరించేందుకు కావలసిన అన్ని చర్యలు చేపట్టింది. భక్తులు పోలీసు శాఖ సూచనలను పాటించడం ద్వారా తమ భద్రతను కూడా నిర్ధారించుకోవాలని కోరుతున్నాము. ఎటువంటి నిబంధనల ఉల్లంఘన, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము," అని తెలిపారు.అలాగే కార్తీక మాసంలో సోమవారాలు మరియు ముఖ్య పర్వదినాల్లో శివాలయాల వద్ద భారీగా భక్తులు చేరుతారని దృష్టిలో ఉంచుకుని ప్రధాన శివాలయాల వద్ద అదనపు సిబ్బందినీ నియమించినట్లు తెలిపారు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడమే కాకుండా.పిక్నిక్, వనభోజన ప్రాంతాల్లో యువత మధ్య గొడవలు, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.భక్తులు భద్రతా చర్యలను గౌరవించి, పోలీసులతో సహకరించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు.



# జోగి రమేష్ అరెస్ట్ అక్రమం : వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి : ప్రజలకి చేరువ

మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టును కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్ళించడానికి, నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని ఆరోపించారు.స్థానిక పార్టీ కార్యాలయం లో ఆదివారం దద్దాల నారాయణ యాదవ్ ఒక ప్రకటనలో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ పూర్తి అక్రమమని, కేవలం కక్ష సాధింపు చర్యలో భాగంగా కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ ను దురుద్దేశంతోనే ఇరికించారని మండిపడ్డారు. కస్టడీలో ఉన్న కేసులో ఏ-1 నిందితుడు జనార్ధన్ రావు ద్వారా జోగి రమేష్ పేరు చెప్పించారని, దానిపై జోగి రమేష్ సవాల్ చేస్తూ విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ సాక్షిగా ఆయన చేసిన ప్రమాణంపై ఇప్పటి వరకు టీడీపీ నేతలు స్పందించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులను ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు,అక్రమ అరెస్టులని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని లిక్కర్ స్కామ్ లు సృష్టించారన్నారు.కల్తీ మద్యం తయారుచేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరకడంతో, ఆ బురదను వైఎస్సార్‌సీపీకి అంటించే కుట్రకు పాల్పడ్డారన్నారు.కల్తీ మద్యం కేసులో పక్కా ఆధారాలున్న కొందరు టీడీపీ నాయకులు అరెస్ట్ లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేర్చకుండా డైవర్ట్ పాలిటిక్స్ కు పాలుపడుతూ వైసీపీ నాయకుల పైన కక్ష సాధింపుతోనే లేనిపోని కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు.. రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నా సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని విమర్శించారు.ఈ అక్రమ అరెస్టులకు భయపడి వైసిపి నాయకులు ఎవరు కూడా వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని,రాబోయే రోజుల్లో ప్రజలే మీకు బుద్ధి చెప్తారని,మీరు చేసిన చర్యకు ప్రతిచర్య తొందరలోనే ఉంటుందని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హెచ్చరించారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి ఇంచార్జ్ దద్దాల





**- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేదలకు శాపం : వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల**

కనిగిరి : ప్రజలకు చేరువ




మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం నిరుపేదలకు శాపంగా మారనుందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. కనిగిరి మండలం గురువాజీపేట పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడితూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చి అందులో ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసిందన్నారు. అంతకుముందు మూడు సార్లు ముఖ్యమంత్రి గా పనిచేసిన చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ తీసుకురాలేదని విమర్శించారు. అబద్ధపు హామీలతో, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని తెరపైకి తెచ్చి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తోందని ఆరోపించారు. మెడికల్ కాలేజీలను అందరం కలిసికట్టుగా కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి సంతకాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో మడతల కస్తూరి రెడ్డి,రెక్కల విజయలక్ష్మి, కుమ్మరికుంట సౌందర్య,రెక్కల మాలకొండ రెడ్డి,రాగిపిండి మధుసూదన్ రెడ్డి, చాగంరెడ్డి రాజారెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,పోలాక సిద్ధారెడ్డి బత్తుల మాలి,నరాల వెంకటరెడ్డి, కుమ్మరి %శ్రీ%కుంట రవి, మన్నేపల్లి పేతురు,మార్తాల వెంకటేశ్వర రెడ్డి ,రాగిపిండి రమేష్,అంబటి వీర నాగిరెడ్డి, కొప్పర్తి నాగార్జున, కొప్పర్తి నాగిరెడ్డి,చాగంరెడ్డి చిన్న వెంకటేశ్వర్లు,చాగంరెడ్డి వెంకట్ లక్ష్మి,చాగంరెడ్డి నాగయ్య, చాగం రెడ్డి ప్రసాదు, చాగం రెడ్డి పెదనారాయణ, చాగం రెడ్డి రవి, చాగం రెడ్డి లక్ష్మీనారాయణ, నిమ్మకహరి నారాయణ,అంకేపల్లి చిన్నపరెడ్డి,కొప్పర్తి అంబిరెడ్డి, సోమ శ్రీను,సింగం రెడ్డిబోర్ రెడ్డి,గజ్జల నరసింహులు రెడ్డి,గజ్జల చిన్న నర్సారెడ్డి, గంగవరపు కొండారెడ్డి,మూలే లక్ష్మినారాయణ ,అంకిరెడ్డి రజిని,గంగవరపు పెద్దనాగిరెడ్డి, అంకెపల్లి తిరుపతిరెడ్డి,రెక్కల నారాయణ, బొలిగర్ల మల్లికార్జున, రెక్కల వెంకట్ రెడ్డి, శనివారపు రమణారెడ్డి, శేషయ్య, నాగార్జున, సంగన ఓబుల్ రెడ్డి,అంకెపల్లి పెద్ద నరసయ్య, దుగ్గిరెడ్డి వెంకటసుబ్బయ్య,దుగ్గిరెడ్డి రవీందర్ రెడ్డి, బత్తుల రమణారెడ్డి, చాగం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పఠాన్ షఫీ, చాగం రెడ్డి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# జుత్తాడలో రెండు తలలతో పుట్టిన లేగదూడ.

చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి

అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని జుత్తాడ గ్రామంలో రెండు తలలు దూడకి ఓ ఆవు జన్మనిచ్చింది. గ్రామంలో మల్ల శ్రీను అనే రైతు ఆవులను పెంచుతున్నారు. వాటిలో ఒక ఆవు రెండు తలలతో కూడిన దూడకు జన్మనిచ్చింది. దూడ ఆరోగ్యంగానే ఉందని పాలు కూడా రెండు తలలతో తాగుతుందని యాజమాని శ్రీను తెలిపారు. ఈ దూడను చూడడానికి ప్రజలు తరలి వస్తున్నారు.



# టిడిపి తెలుగు యువత అధ్యక్షులుగా దొడ్డ సురేష్ రెడ్డి

కనిగిరి : ప్రజలకి చేరువ



కనిగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా దొడ్డ సురేష్ రెడ్డి ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా దొడ్డ సురేష్ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొడ్డ సురేష్ మాట్లాడుతూ ఇలాంటి గొప్ప అవకాశం కల్పించినందుకు పార్టీ కోసం నిరంతరం కష్టపడతానని ఆయన అన్నారు. సురేష్ పదవి వచ్చిన సందర్భంగా ఆయన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆనందంతో శుభాకాంక్షలు తెలియజేశారు

# ఎమ్మెల్యే ను కలిసిన చీమకుర్తి పట్టణ ముస్లిం నేతలు



చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి

ఇటీవల కురిసిన ముంత తుఫాను వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని ముందుకు నడిపినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు ఆదివారం ఒంగోలు మంగమూరు రోడ్డులో ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.డి రఫీ, మోమిన్, షేక్ మునీర్, హి ద్దు, షేక్ మున్నా, తెలుగుదేశం పట్టణ ముస్లిం నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# నియోజకవర్గ ముస్లిం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా షేక్ జంషీర్

కనిగిరి : ప్రజలకి చేరువ



తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గంలో కొన్ని అనుబంధ శాఖలకు అధ్యక్షులుగా నియమించిన సందర్భంలో ముస్లిం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కనిగిరి పట్టణానికి చెందిన షేక్ జంషీర్ ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి నియమించడం జరిగింది. ముందుగా ముస్లిం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ కోసం నిరంతరం కష్టపడి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ముస్లిం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా షేక్ జంషీర్ నియమితులైనందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు జంషీర్ కి అభినందనలు తెలియజేశారు.

# భైరవకోన సందర్శించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాసరావు



పామూరు : ప్రజలకు చేరువ




జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాట కేంద్రమైన భైరవకోనను ఆదివారం పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాసరావు సందర్శించారు ఈ సందర్భంగా సిఐ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల ఐదో తారీకు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శిస్తారని కావున సందర్శకులకు పర్యాటకులకు భక్తులకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు రెండో సోమవారం మరియు కార్తీక పౌర్ణమి రోజు టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలకు భైరవకోనలోని కొండపైకి ప్రవేశం లేదని వాహనదారులు గమనించి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా వాహనాలను కొండ కింద పార్కింగ్ ప్రదేశంలో నిలిపివేయలన్నారు అదేవిధంగా భైరవకోనని జలపాతం వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ ఎం శ్రీనివాసరావు కోరారు ఆయన వెంట స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# కనిగిరిలో 12 అడుగు కొండచిలువ కలకలం

కనిగిరి పట్టణంలో ఆదివారం 12 అడుగులు కొండచిలువ స్థానికుల్లో కలకలం సృష్టించింది.





ప్రజలకి చేరువ ప్రతినిధి
పట్టణంలోని కాశీనాయన గుడి వెనుక ప్రాంతంలో నివాసాలకు సమీపంలో కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమామహేశ్వర్ రెడ్డి సమాచారం ఇవ్వడంతో, ఆయన ఆదేశాలతో డీఆర్వో రెడ్యానాయక్, కనిగిరి బీట్ ఆఫీసర్ సిద్ధల నరసింహం స్నేక్ క్యాచర్ ద్వారా కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

# తొక్కిసలాట ఘటన చాలా బాధాకరం పోకూరి రాంబాబు

కాశీబుగ్గ ప్రజలకి చేరువ ప్రతినిధి
కాశీబుగ్గ తొక్క సలాట సంఘటన తనను కలచివేసిందని ఏపీ విద్యా సంక్షేమ మరియు మౌలిక వస్త్ర కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో హరిముకుంద్ పాండా అనే ఓ ప్రైవేటు వ్యక్తి నిర్వహిస్తున్న వెంకటేశ్వర ఆలయంలో కార్తీక మాసం ఏకాదశి కావడంతో, అంచనా కంటే చాలా ఎక్కువ మంది భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే నిర్వాహకులు కనీసం పోలీసులకు గానీ, అధికారులకు గానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆలయంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా తప్పు. ఒక్క ప్రాణం కూడా పోకూడదని ప్రభుత్వం కృషి చేస్తుండగా, ప్రైవేటు కార్యక్రమాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం. తొక్కిసలాట జరిగి అమాయక భక్తులు చనిపోవడం చాలా బాధాకరం. చనిపోయిన వారికి ఆత్మకుశాంతి చేకూరాలని ఆ భగవంతుడుని వేడుకుంటూ వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే ముఖ్యమంత్రి కి తెలియజేయడం జరిగిందని విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# ఆది ఆంధ్ర పాలెం లో కోటి సంతకాల సేకరణ

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి
కందుకూరు నియోజకవర్గంలోని ఆది ఆంధ్ర పాలెం లో వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించింది. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యవేక్షణలో ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం




ఉలవపాడు మండలంలోని భీమవరం గ్రామ పంచాయితీలోని ఆదిఆంధ్రపాలెంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మహేంద్ర రెడ్డి,ఆది ఆంధ్ర పాలెం యువత నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఐటీ విభాగం అధ్యక్షుడు అమర్‌నాథ్ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షుడు చింతం వెంకారెడ్డి, మండల ఎస్సీ సెల్ నాయకులు యేసు బాబు, ఇమ్మాన్యుయేల్, మండల ప్రచార కమిటీ నాయకులు వెంకట్ రెడ్డి సూరే, మోషే ఆలూరి, ఇర్మీయా, మండల వైయస్సార్ ఆర్పీఎఫ్ శ్రీను చిడితోటి, మండల బిసి సెల్ నాయకుడు నరసింహారావు జి, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆలూరి మధు, మహిళా నాయకురాలు అనురాధ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య చిడితోటి, గ్రామ నాయకులు సెట్టిపల్లి కొండయ్య, మస్తాన్,వివేక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (%ూ×ఖమీ%) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు.
ధర్పల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన రైతు పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదని, కనీస మద్దతు ధరలు (%మీూ%) కూడా రైతులు పొందలేకపోతున్నారని తెలిపారు. ఇటీవలి అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం, మక్కజొన్న తదితర పంటలను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. రైతులకు తగినంత టార్పాలిన్లు అందజేయడంతో పాటు, కొనుగోలు కేంద్రాలు పంటకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని, అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని భూమయ్య డిమాండ్ చేశారు. జిల్లాలో రైతుల సమస్యలపై రాబోయే రోజుల్లో బలమైన రైతు ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. మంచిప్పా-21 ప్యాకేజ్ పనులు ప్రారంభించి గడ్కోలు సెగ్మెంట్‌లోని 84 వేల ఎకరాలకు సాగు, తాగునీరు అందించాలన్నారు. సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని డిమాండ్ చేశారు. రాబోయే రబీ సీజన్‌లో రైతులకు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ (%ుూణజ%) ద్వారానే నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 90% ప్రైవేట్ విత్తన కంపెనీలు పెత్తనం కొనసాగిస్తున్నాయనీ, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్నాయనీ భూమయ్య విమర్శించారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి
కనిగిరి టౌన్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ కనిగిరి టౌన్ లోని పలు రోడ్లలో గల దుకాణదారులతో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వారి విజ్ఞప్తి మేరకు టౌన్ లో నవంబర్ ఒకటో తారీకు నుండి ట్రాఫిక్ సమస్యకు ఇబ్బందులు లేకుండా కొన్ని మార్పులు చేసినట్లు, ఇకపై కనిగిరి టౌను మండల ప్రజలు వాటిని అనుసరించి పోలీసువారికి సహకరించాల్సిందిగా తెలుపుతూ , ఇకపై తీగల గొంది లోనికి కందుకూరు రోడ్డు నుండి నో ఎంట్రీ , ఎమ్మెస్సార్ రోడ్డు లోకి వైయస్సార్ రోడ్డు లోనికి నో ఎంట్రీ గా సవరించి నట్లు ప్రజలకు తెలిపారు. వాహనదారులు ఈ సవరణలు గుర్తించుకొని పై విధంగా ఏర్పరిచిన నో ఎంట్రీ రోడ్లలోకి వెళ్లకుండా పోలీసులకు సహకరించవలెనని, అట్లు లేనియెడల అటువంటి వాహనదారులకు పోలీసు వారు తీసుకొని చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని, జరిమానా కూడా విధింపబడుతుందని హెచ్చరించారు




# పారిశుధ్య సమస్యలపై అలసత్వం వద్దు : మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్


కనిగిరి : ప్రజలకు చేరువ
పారిశుధ్య సమస్యలపై మున్సిపల్ , మరియు సచివాలయ సిబ్బంది అలసత్వం వహించవద్దని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. పారిశుధ్య సమస్యలపై స్థానికుల ఫిర్యాదు మేరకు కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువలను, కాళీ ప్రదేశాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను



మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ప్రజలు డ్రైనేజీ సమస్యలపై ఎప్పుడు ఫిర్యాదు చేసిన తక్షణం సిబ్బంది స్పందించాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశించారు. పారిశుధ్య సమస్యల పట్ల అలసత్వం వద్దన్నారు. అదేవిధంగా కాలనీలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు షరీఫ్ అంజమ్మ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు....

# కనిగిరి లో కత్తితో మహిళపై దాడి








కనిగిరి : ప్రజలకు చేరువ
మహిళపై ఓ వ్యక్తి విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసిన ఘటన ఆదివారం కనిగిరిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పట్టణంలోని సాయిబాబా థియేటర్ సమీపంలో నివాసం ఉంటున్న సుబ్బమ్మ అనే మహిళపై శివ వ్యక్తి మెడపై కత్తితో దాడి చేయడంతో సుబ్బమ్మకు మెడపై, తలపై తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు 108 వాహనంలో కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ ఆసుపత్రికి చేరుకొని, దాడి ఘటనపై మహిళను విచారించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీనియర్ నాయకులు బిజెపి సైదా

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం 6 వ వార్డ్ ప్రభుత్వ వైద్యశాల రోడ్ యాదవ బజారు లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీనియర్ బిజెపి నాయకులు బిజెపి సైదా ఈ విషయమై నందిగామ పరిధి లోగల మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన సరిగా స్పందించలేదని ఆయన అన్నారు ఈ ఆక్రమణ గురించి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత మంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియజేశారు



# జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీల లోగో ఆవిష్కరణ

సింగరాయకొండ ప్రజలకి చేరువ ప్రతినిధి
సింగరాయకొండ లోఈ నెల 23,24%ు%25 న జరగనున్న 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇంటర్ జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ 2025 - 26 అండర్ 19 బాలురు, బాలికల పోటీల లోగో ను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదివారం లాంఛనంగా ఆవిష్కరించారు.

